మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 5 జూన్ 2024 పేజీలు 8

# నేటి నుండి ఇంటర్ సప్లమెంటరీ మూల్యాంకనం : డీఐఈఓ

## - మొదటి స్పెల్‌లో 7 సబ్జెక్టులు



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ :** నేటి నుండి ఇంటర్మీడియేట్ సప్లమెంటరీ స్పాట్ వ్యాల్యువేషన్ క్యాంపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు క్యాంప్ అధికారి మరియు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన ఐదు జిల్లాల ప్రిన్సిపాళ్లు, జూనియర్

మిగతా 2లో

# కమలం విజయం

## - చల్లాపై అరుణ 5 వేల మెజార్టీతో గెలుపు
## - సియం సొంతజిల్లాల్లో ఉత్కంఠ పోరు



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ఉత్కంఠభరితంగా సాగాయి. మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్, బిజెపి పార్టీలు చెరోస్థానాన్ని గెలుచుకున్నాయి. నువ్వానేనా అనే రీతిలో పోటీపడిన బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులు హొరా హొరి తలపడగా మంగళవారం వెలువడిన ఫలితాల్లో అభ్యర్థులు విజయం సాధించారు. మహబూబ్‌నగర్ ఎంపి స్థానానికి పోటీపడిన మాజీమంత్రి డికె అరుణ తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిపై 5059 ఓట్ల మెజార్టీతో గెలుపు సాధించారు. గత నెల 13వ తేదీన జరిగిన లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఫలితాలు మంగళవారం వెలువడ్డాయి. సుమారు 22 రోజుల విరామం తర్వాత పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ జరగడంతో ఇటు మహబూబ్‌నగర్ అటు నాగర్‌కర్నూల్ స్థానాలలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థుల విజయం సాధించారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో బిజెపి తరపున ఎంపి స్థానానికి పోటీ చేసిన డికె అరుణ, 5,059 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిపై ఆమె పై మెజార్టీతో విజయం సాధించింది. పోస్టల్ బ్యాలెట్‌లు 923 తో కలిపి 21 రౌండ్లలో పోలైన ఓట్లను పరిశీలిస్తే మొత్తం 5,059 ఓట్ల మెజార్టీతో డికె అరుణ గెలుపొందింది. మహబూబ్‌నగర్ ఎంపి స్థానానికి జరిగిన ఎన్నికల్లో బిజెపి నుండి డికె అరుణ, కాంగ్రెస్ నుండి చల్లా వంశీచంద్‌రెడ్డి, బిఆర్‌యస్ నుండి మన్నె శ్రీనివాస్‌రెడ్డి పోటీ పడ్డారు. మంగళవారం నాటి ఫలితాలను బట్టి చూస్తే బిజెపి అభ్యర్థి డికె అరుణకు 5,06,747 ఓట్లు వచ్చాయి. అదేవిధంగా కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి 5,03,111 ఓట్లు వచ్చాయి. దీంతో డికె అరుణకు ప్రతి రౌండ్‌లో ఓట్లు పెరుగుతూ వస్తున్న కారణంగా ఆమె

మిగతా 2లో











# మల్లువైపే ప్రజల మొగ్గు

## - నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ కైవసం
## - రెండు, మూడవ స్థానాల్లో బిజెపి, బిఆర్ఎస్
## - ప్రతిరౌండ్‌లోనూ చేయిదే పైచేయి
## - కాంగ్రెస్ అభ్యర్థికి 94,414ఓట్లఆధిక్యత



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,మేజర్‌న్యూస్ :** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్‌పార్టీ కైవసంచేసుకుంది. ఆపార్టీ అభ్యర్థి డా.మల్లుర94,414ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అంచనాలకు అనుగుణంగానే ఈ ఎన్నికల్లో బిజెపి బలం అనూహ్యంగా పెంచుకుని ద్వితీయస్థానంలో నిలవగా చతికిల పడ్డ కారు మూడవస్థానంతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానంలోనిఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో మొత్తం17,38,254 ఓట్లు ఉండగా ఇందులో 12,07,471ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి డా.మల్లురవికి 459259ఓట్లు రాగా బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్‌కు 3,64,898 ఓట్లు వచ్చాయి. ఇక బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు 3,19,216 ఓట్లు వచ్చాయి.




***ప్రతిరౌండ్‌లోనూ అధిక్యతే..*** మొత్తం 22రౌండ్లలో ఓట్లలెక్కింపు జరిగింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మొదటిరౌండ్ నుండి అధిక్యత కొనసాగుతూ వచ్చింది. 7,8,9రౌండ్లలో స్వల్ప మెజారిటీ మాత్రమే వచ్చింది. ఇక ప్రతి రౌండ్‌లో ద్వితీయస్థానంకోసం బిజెపి బిఆర్ఎస్‌లు పోటీపడగా బిఆర్ఎస్ కేవలం 8 రౌండ్లలోనే ద్వితీయస్థానంలో నిలిచింది.మిగతా14 రౌండ్లలో బిజెపి ద్వితీయస్థానాన్ని దక్కించుకుంది.

***పోస్టల్‌బ్యాలెట్‌లు ఇలా..*** మొత్తం పోస్టల్‌బ్యాలెట్‌లు 14280పోల్‌కాగా అందులో 332 చెల్లకుండా పోయాయి. కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవికి 5,813ఓట్లు రాగా బిజెపి అభ్యర్థి భరత్‌ప్రసాద్‌కు 5,760, బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు 2,127ఓట్లు వచ్చాయి. మల్లు రవి గెలుపొందినట్లు తెలియగానే సాయంత్రం పట్టణంలో ర్యాలిగాకౌంటింగ్ సంటర్‌వరకు మల్లురవితోపాటు మంత్రిజూపల్లి, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, వనపర్తి, కల్వకుర్తి ఎమ్మెల్యేలు డా.రాజేష్‌రెడ్డి,డా.వంశీకృష్ణ, మేఘారెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్ తదితరులు వెల్లారు. పట్టణంలోని ప్రధానరోడ్డుపై గల అంబేద్కర్ విగ్రహానికి మల్లురవి పూలమాలవేసినివాళులుఅర్పించారు.



***జీతగాడిగా పనిచేస్తా ..*** విజయం సాదించిన మల్లురవి విలేఖరులతో మాట్లాడుతూ గతంలో రెండుసార్లు తనను నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ప్రజలు ఎంపిగా గెలిపించారని ఈ ఎన్నికల్లో సైతం మూడవసారి గెలిపించి ఆదరించడం జరిగిందని ఈ పార్లమెంట్ తనకుదేవాలయంలాంటిదని ప్రజలు దేవుళ్లని వారికి పూజారిలా జీతగాడిగా సేవకుడిగా పనిచేస్తానని అన్నారు.

***ఆదరించిన ప్రజలకు దన్యవాదాలు..*** బిజెపి అభ్యర్థి భరత్‌ప్రసాద్‌మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలోని ఏడుఅసెంబ్లీ సెగ్మెంట్లలో ఇక్క ఎమ్మెల్యేగానీ ప్రజా ప్రతినిధులుగానీ లేకపోయినప్పటికి 40శాతంఓట్లు ఇచ్చి గెలుపు అంచులకు తీసుకు పోయిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.





# నేటి నుండి ఇంటర్ సప్లమెంటరీ మూల్యాంకనం : డీఐఈఓ

(మొదటి పేజీ తరువాయి)

లెక్చరర్లు ఈ మూల్యాంకనంలో పాల్గొననున్నారు. మొదటి స్పెల్ 5 వ తేదీ నుండి ప్రారంభం కానుందని ఇందులో సంస్కృతం, తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్, సివిక్స్, ఫిజిక్స్, ఎకనామిక్స్ ఏడు సబ్జెక్టుల అధ్యాపకులు పాల్గొననున్నారు. జిల్లాల వారీగా మూల్యాంకన సిబ్బంది వివరాలను తెలియజేస్తూ, జోగులాంబ గద్వాల - 92, వనపర్తి - 181, నాగర్ కర్నూల్ - 171, మహబూబ్ నగర్-221 నారాయణ పేట్ %-% 110 మొత్తం 775 మంది మొదటి స్పెల్ మూల్యాంకనంలో పాల్గొననున్నారు. మూల్యాంకన సిబ్బంది నియామకం తో పాటు క్యాంపు ఏర్పాట్లలో భాగంగా నీరు, ఫ్యాన్లు, ద్యుయల్ డెస్కులు, వాష్ రూంలు, క్యాంటీన్ తదితర ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మూల్యాంకన సిబ్బంది క్యాంపు వేళలను ఖచ్చితంగా పాటించాలని ఉదయం 10 గం. ల నుండి సాయంత్రం 5 గం. ల వరకు ఉదయం 15 పేపర్లు, మధ్యాహ్నం 15 పేపర్లు మదింపు చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సిబ్బంది తమ-తమ సెల్ ఫోన్లను ఛీఫ్ ఎగ్జామినర్ల వద్ద ఉంచాలని, మూల్యాంకన సమయంలో సెల్ ఫోన్లలో మాట్లాడరాదని సూచించారు. అనధికార వ్యక్తులు క్యాంపులో తిరగరాదని, సిబ్బంది అందరూ తప్పనిసరిగా ఐడెంటిటీ కార్డులు ధరించాలని సూచించారు. మూల్యాంకనంలో మార్కుల నమోదు, టోటలింగ్, బబ్లింగ్ తదితర అంశాల్లో చీఫ్ ఎగ్జామినర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా జిల్లాల్లో మూల్యాంకన సిబ్బందిని తప్పక రిలీవ్ చేసేలా జిల్లా అధికారులు కళాశాలలకు తగు ఆదేశాలు జారీ చేయాలని, బోర్డు ద్వారా నియామకం అయి, రిలీవ్ చేయని కాళాశాలలకు నోటీస్‌లు జారీ చేసి పెనాల్టీలు విధించడం జరుగుతుందని, ప్రభుత్వ, ప్రభుత్వరంగ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాళ్లు అధ్యాపకులను సకాలంలో మూల్యాంకన కేంద్రానికి పంపించాలని సూచించారు.

# పాలమూరు ఎంపీకి కేంద్ర మంత్రి పదవి రావడం ఖాయం

## - డీకే అరుణ విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన కావలి రామకృష్ణ



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** పాలమూరు ఎంపీగా భారతీయ జనతా పార్టీ నుంచి బరిలో నిలిచి విజయం సాధించిన డీకే అరుణమ్మకు కేంద్ర మంత్రి పదవి రావడం ఖాయమని భారతీయ జనతా పార్టీ రాజాపూర్ మండల అధ్యక్షులు కావలి రామకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం వెలువడిన ఫలితాల్లో డీకే అరుణ విజయం సాధించడం పట్ల కావలి రామకృష్ణ సంతోషం వ్యక్తం చేశారు. గతంలో మంత్రిగా పనిచేసిన డీకే అరుణకు ఎంతో రాజకీయ అనుభవం ఉందన్నారు. కేంద్రంలో తిరిగి ప్రధాని నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడం ఖాయమని నరేంద్ర మోడీ నాయకత్వంలో డీకే అరుణకు కేంద్ర మంత్రి పదవి దక్కుతుందని ఈ సందర్భంగా కావలి రామకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. డీకే అరుణ విజయం కోసం కృషి చేసిన బిజెపి నాయకులు, కార్యకర్తలకు కావలి రామకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మల్లు రవి గెలుపుతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు



**లింగాల, మేజర్ న్యూస్:** లోక్ సభ సార్వత్రిక ఎన్నికల్లో నాగర్ కర్నూల్ నియోజకవర్గం హస్తగతం చేసుకుంటు డాక్టర్ మల్లు రవి విజయకేతనం ఎగురవేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం సాయంత్రం విజయోత్సవ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన డాక్టర్ మల్లు రవి సమీప ప్రత్యర్థి బిజెపికి చెందిన పోతుగంటి భరత్ ప్రసాద్ పై సుమారు 94 వేల మెజార్టీతో విజయం సాధించడంతో లింగాల, కోమటికుంట, ధారారం, మగ్దుంపూర్,సూరాపూర్ తదితర గ్రామాలలో కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా కాల్చుతూ విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలను పంచుతూ, కేకులు కట్ చేసి పంపిణీ చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, సుధాకర్ గౌడ్, తిరుపతయ్య, శ్రీశైలం, రాములు నాయక్, వెంకటయ్య గౌడ్ ,ముగులాల్ నాయక్ ,లోకం గౌడ్, ఈశ్వర్ మధు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# కమలం విజయం

(మొదటి పేజీ తరువాయి)









విజయం సులభతరం అయింది. టిఆర్‌యస్ అభ్యర్థి సిట్టింగ్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి 1,54,296 ఓట్లు రావడంతో ఆయన మూడోవ స్థానానికి చేరుకున్నారు. స్థానిక పాలమూరు యూనివర్సిటీలో జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన కౌంటింగ్‌లో మొత్తం 21 రౌండ్ల ఓట్ల లెక్కింపు జరిగింది. కొడంగల్, నారాయణపేట, మక్తల్, దేవరకద్ర, మహబూబ్‌నగర్, జడ్చర్ల, షాద్‌నగర్ సెగ్మెంట్లలో ప్రత్యేక టేబుళ్ళను ఏర్పాటు చేసి ఓట్లను లెక్కించారు. ప్రతి రౌండ్‌లో బిజెపి అభ్యర్థి డికె అరుణకు స్వల్ప మెజార్టీ రావడం గమనార్హం. చివరికి 21 రౌండ్ల ఓట్ల లెక్కింపు తర్వాత డికె అరుణ 5,059 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ మేరకు ఎన్నికల అధికారి ధృవీకరించారు.

# ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన బిఆర్ఎస్ పార్టీ నవీన్ కుమార్ రెడ్డి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు





**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం బీచుపల్లి లో మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి దంపతులు నేడు శ్రీ శ్రీ బీ చ ౦ ఎ లి ఆంజనేయస్వామి సన్నిధిలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి యొక్క తీర్థప్రసాదాలు అందుకొని ఆశీర్వాదం పొందడం జరిగింది. ఈ సందర్భంగా వారికి ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో రామన్ గౌడ్ ఆలయ అర్చకుడు మారుతి చారి ఆలయ సిబ్బంది వారికి శాలువాతో సన్మానం చేసి హనుమాన్ యొక్క రక్షణ కంకణం ఇవ్వడం జరిగినది వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన ఎమ్మెల్సీగా ఎన్నికైన నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ విజయములో కీలక పాత్ర పోషించిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి ,కి హృదయపూర్వ ధన్యవాదాలు తెలియజేస్తూ అలాగే తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకున్న బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు ఎంపీటీసీలకు మా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాము మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలలో ఇంకా బిఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ మీద అభిమానం చెరిగిపోనిది నైతికమైన గెలుపు బిఆర్ఎస్ పార్టీదే ఉంటుంది. ప్రజలకు అతి తక్కువ సమయంలోనే ప్రభుత్వం యొక్క పనితీరు అర్థమైంది అయ్యో ఇంత మంచి ప్రభుత్వాన్ని కోల్పోయాం కదా అని వాళ్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బీచుపల్లి ఆంజనేయ స్వామి సన్నిధిలో ఉండి మళ్లీ చెప్తున్నాము మన ప్రభుత్వం మళ్లీ గెలుస్తుంది అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ పెబ్బేరు మండల అధ్యక్షుడు దిలీప్ రెడ్డి జెడ్పిటిసి పద్మా వెంకటేష్, నరేష్, వేణు, శాంతన్న బీచుపల్లి వనపర్తి, గద్వాల్, అల్లంపూర్ బిఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు పాల్గొనడం జరిగినది.

# సాగు సంబరం

**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** తొలకరి వర్షాలు పలకరించడంతో అన్నదాతలు వంటసాగులు బిజీబిజీగా ఉన్నారు. పత్తి కంది పంటల కోసం దుక్కులు సిద్ధం చేసుకున్నారు. చాలా చోట్ల దుక్కులు పూర్తికాగా పత్తి విత్తనాలు పెట్టే పనులు జోరుగా సాగుతున్నాయి. ముందస్తుగా దుక్కులు చేసి పెట్టుకున్నరు వర్షాలు సమృద్ధిగా పడగానే విత్తడం ప్రారంభించారు. మిగతా రైతులు దుక్కులు సిద్ధం చేసుకునే పనిలో ఉన్నారు. మరోవైపు విత్తనాల కోసం ఫర్టిలైజర్ దుకాణాలకు రైతులు పరుగులు తీస్తున్నారు .విత్తనాల కోసం వచ్చే రైతులతో ఫర్టిలైజర్ దుకాణాలు కిక్కిరిసిపోతున్నాయి. (ముందస్తుగానే రుతుపవనాలు) ముందస్తుగానే ఋతుపవనాలు జిల్లాల్లో జూన్ మొదటి వారం నుంచి వర్షాలు సమృద్ధిగా పడుతున్నాయి. ఇంకా రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిస్తే పంటల సాగు అనుకూలంగా ఉంటుంది .అని రైతులు అంటున్నారు. ఈ సీజన్లో వర్షాపాతం ఎక్కువగానే ఉంటుందని వాతావరణ శాఖ చెబుతుండడంతో రైతులకు సంతోషాన్ని కలిగిస్తుంది. గతంలో కొన్ని సీజన్లో నైరుతి రుతుపవనాలు సకాలంలో వచ్చేవి కావు. దీనివల్ల పంట సాగు ఆలస్యం అయ్యేది విత్తనాలు వేసినప్పటికీ సకాలంలో వర్షాలు పడకపోవడం వల్ల మొలకెత్తకపోవడం మొలకెత్తిన ఎండిపోవడం వంటివి తరచుగా జరిగేవి. ఈ సంవత్సరం సీజన్లో కాస్త ముందస్తుగానే ఋతుపవనాలు రావడంతో ఈ ఏడాది కూడా వర్షాలు సమృద్ధి గాని పడే అవకాశం ఉన్నట్లు వాతావరణాధికారులు చెబుతున్నారు. దీంతో పంటల సాగుపై రైతులు ధైర్యంగా ముందుకు వెళుతున్నాను.

# సరైన యాజమాన్యంతో కందిసాగు లాభదాయకం

## - కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి




**బిజినాపల్లి మేజర్ న్యూస్:** కందిసాగులో రైతులు సరైన యాజమాన్య పద్ధతులను పాటిస్తే అధిక దిగుబడితో లాభాలను ఆర్జించవచ్చని కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని పాలెంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం సామూహిక క్షేత్ర ప్రదర్శన శిక్షణ నిర్వహించి రైత లు ఆడిగిన సందేహాలకు ఆయన సమాదానం ఇచ్చారు. ఈఏడాది జాతీయ స్థాయిలో జాతీయ ఆహార భద్రత పథకం కింద అధిక మొత్తంలో పప్పు దినుసు పంటల సాగును ప్రభుత్వాలు ప్రొత్సహిస్తున్నట్లు తెలిపారు. ఆహారంలో కంది వినియోగం ప్రాముఖ్యత, సాగు యాజమాన్యం, సస్యరక్షణ చర్యలు వంటివి వివరించారు. అ నంతరం రైతులకు నాణ్యమైన కంది విత్తన రకాలైన తాండూరు కంది-3, టీడీ ఆర్-59 విత్తనాలను, ప్రీ ఎమర్జెన్స్ అనే కలుపు మందును ఉచితంగా అందించి కందిసాగు చేపట్టేలా ప్రోత్సహించారు. కార్యక్రమంలో బానాపూర్, నల్లవెల్లి, పర్వతాపూర్, యతతాపూర్, వసంతాపూర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పీఎంజేజేబీ రూ.2 లక్షల భీమా చెక్కు అందజేత



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని పాలెం గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన పిట్టల వెంకటేష్ పీఎంజేజేబీ ప్రీమియం చెల్లించడంతో మంగళవారం తల్లి పద్మకు యూబీఐ బ్యాంక్ మేనేజర్ సందీప్ కిరణ్ ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా రూ.2 లక్షల చెక్కును. అందజేశారు. కేంద్ర ప్రభుత్వం తక్కువ ప్రీమియంతో కేంద్ర బ్యాంక్లో అందుబాటులో ఉన్న పీఎంజేజే భీమా పథకాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ఆంధ్రలో టీడీపీ ఘన విజయంపై హర్షం



**బిజినపల్లి మేజర్ న్యూస్:** ఆరాచక పాలనకు అంతం పలుక తూ టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడి ఆధ్వర్యంలో కూటమి ఘన విజయం సాధించడంపై తెలుగు యువత మండల అధ్యక్షుడు కటికె సుల్తాన్ హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని తెలుగుదేశం నాయకులు మంగళవారం మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్లో గెలుపొందిన టీడీపీ శాశనసభ్యులకు, పార్లమెంటు సభ టకు శుభాకాం క్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈవిజయం స్పూర్తితో రాబోయ్యే రోజుల్లో తెలంగాణలో టీడీపీ జెండా ఎగరవేయడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు.

## మల్లు రవి ఎంపీగా గెలవడం పట్ల కాంగ్రెస్ నాయకులు సంబరాలు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** డాక్టర్ మల్లు రవి నాగర్ కర్నూల్ ఎంపీగా గెలవడం పట్ల గోపాల్పేట మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ టపాకాయలు పేల్చి ర్యాలీ నిర్వహిస్తూ సంబరాలు జరుపుకున్నారు కాంగ్రెస్ పార్టీ అంటిపెట్టుకొని ఉన్న వ్యక్తిగా ప్రజలు గుర్తించారని తెలిపారు ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి కార్యకర్తలను కలిసి శుభాకాంక్షలు తెలిపి వెళ్లిపోయారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షులు నాగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బసవయ్యపల్లిలో ఘనంగా బోనాల పండుగ సంబరాలు

## - గ్రామంలోని గ్రామ దేవతల వేడుకలు





**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర మండల పరిధిలోని బసవ- యాపల్లి గ్రామంలో మంగళవారం రోజు బోనాల పండుగ వేడుకలు సందర్భంగా గ్రామంలోని ప్రజలు మహిళలు గ్రామస్తులు మొదటగా ప్రతి ఇంటింటి గడప గడప నుంచి బోనంకొండ ను తయారు చేసుకొని వచ్చి. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నైవేద్యాలు





సమర్పించరు. గ్రామ ప్రజలు గ్రామస్తులను సల్లంగా దీవించమ్మ అంటూ మంగళ వాయిద్యాలతో డప్పు మేళలతో గ్రామంలోని ఊరేగు తూ ఘనంగా బోనాల పండుగ వేడుకలు జరుపుకున్నారు అనంతరం మరియు గ్రామంలోనే వెలిసినటువంటి గ్రామ దేవతలు. కర్రెమ్మ అమ్మవారు. మైసమ్మ. నరసింహస్వామి. పెద్ద దేవర్లు. ఇలా ఆలయాల్లో కాలనీవాసులు గ్రామస్తులు దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆనవాయితీగా వస్తున్నటువంటి పసుపు బండ రును. ప్రతి ఒక్కరి పైన చల్లుకొని దేవతామూర్తులకు నైవేద్యంగా సమర్పించినటువంటి నైవేద్యాన్ని గ్రామంలోని పూర విధుల గుండా తిరుగుతూ చల్లుతూ పిల్లాపాపలను చల్లంగా దివించమ్మా అంటూ ప్రజలు గ్రామస్తులు వేడుకున్నారు మొత్తానికి బసవయపల్లి గ్రామంలోని అంగరంగ వైభవంగా బోనాల పండుగ వేడుకలు సంబరాలు గ్రామ దేవత మూర్తుల పసుపు బండారు పండుగలు ఘనంగా నిర్వహించుకున్నారు.

# ధారారం గ్రామంలో బోనమెత్తిన మహిళలు

## - ఘనంగా ముగిసిన బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలు





**లింగాల, మేజర్ న్యూస్:** గ్రామ దేవతల ఆశీస్సులతో పల్లెలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ మండల పరిధిలోని ధారారం గ్రామంలో బోనమెత్తిన మహిళలు మంగళవారం పోచమ్మ ఆలయానికి వెళ్లి నైవేద్యం సమర్పించారు. గ్రామ దేవతైన బొడ్రాయిని ప్రతిష్టించి ఏడాది గడవడంతో మూడు రోజుల పాటు జరిగిన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ముగిసాయి. శక్తి పూజారి బైండ్ల గిరి ఆధ్వర్యంలో పదిమంది శక్తి పూజారుల బృందం బొడ్రాయి, పోచమ్మ, కోట మైసమ్మ ఆలయాల్లో సాంప్రదాయ రీతిలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు తరలిరావడంతో ఆయా గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఉత్సవాలలో భాగంగా మంగళవారం బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు ఇంటికో బోనం తీశారు. మహిళలు బోనం కుండలను అందంగా అలంకరించుకొని తలపై పెట్టుకుని ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకుని నైవేద్యం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. జమటిక నాదులు, డప్పు చప్పుల మధ్య పోతురాజుల విన్యాసాల నడుమ శక్తి పూజారి భైండ్ల గిరి ఆధ్వర్యంలో బృందం ప్రదర్శన, ఆటపాటలు ,సాంప్రదాయ నృత్యాలు, మహిళల బొడ్డెమ్మలు ,యువకుల కోలాటాలు, భక్తి గీతాల ఊరేగింపు అందరిని అలరించాయి. వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని, గ్రామాల్లో ఎలాంటి రోగాలు రాకుండా చూడాలని పోచమ్మ అమ్మవారికి వేడుకుంటూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి నైవిద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు.

# మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా డీకే అరుణ గెలుపు

## - బిజెపి నాయకులు సంబరాలు





**మాగనూరు మేజర్ న్యూస్ :** భారత దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా డికే అరుణ ఎన్నికల బారిలో నిలబడి మంగళవారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన ఎన్నికల కౌంటింలో సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి పై మూడు వేల పైచిలుకు ఓట్లతో గెలుపొందడంతో. మాగనూరు మండలంలో బిజెపి నాయకులు స్వీట్లు పంచుకొని బాణ సంచాలం కాల్చి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాగనూరు మండల అధ్యక్షులు గొల్ల నారాయణ, ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడు, పురుషోత్తం రెడ్డి, పాటి మీది భరత్ కుమార్, బులిమిని రవి, చాకలి లింగప్ప, కంబరి దేవేంద్రప్ప, కడిచూరు సుమన్, బొంబాయి మురళి, చాకలి వాబయ్య, ఈడిగి ఆనంద్ గౌడ్, బోయ రవికుమార్, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఇలాకాలో బిజెపి విజయం

### - డీకే అరుణ గెలుపు పట్ల రాజాపూర్ మండల కేంద్రంలో సంబరాలు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ పార్లమెంటు బిజేపీ అభ్యర్ధి డీకే అరుణ విజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు రాజాపూర్ మండల కేంద్రంలో బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ముందుగా రాజాపూర్ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సంబరాలు నిర్వహించి, అనంతరం రాజాపూర్ ముఖ్య కూడలిలో బాణాసంచా పేల్చి స్వీట్లు తినిపించుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇలా కాలో బిజెపి విజయం హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. పోటా పోటీగా సాగిన ఓట్ల లెక్కింపులో మొదటి నుండి అరుణ తన ఆధిపత్యం ప్రదర్శించారు. అన్ని రౌండుల్లో ఎక్కడ తగ్గిదే లేదు అంటూ ఓట్లను సంపాదించారు. చివరకు డీకే అరుణ గెలపొందడంతో వారు సంబరాల్లో మునిగి తేలారు.

## సంబరాలు చేసుకున్న బిజెపి నాయకులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** మక్తల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి అభ్యర్థి డీకే అరుణ కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి పై విజయం సాధించడంతో బాణసంచా కాల్చి బిజెపి నాయకులు సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఈ విజయం అందరి విజయమని ఈ విజయం అరుణమ్మకి మరింత బాధ్యత పెంచిందని బిజెపి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాటరీ రాజు, టైలర్ భీమేష్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న కొండ ప్రశాంత్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల పరిధిలోని బస్వాయిపల్లి గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ అమ్మవారిని మంగళవారం నాడు దర్శించుకున్న దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండా ప్రశాంత్ రెడ్డి. అనంతరం ఆలయంలోనీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల బిజెపి అధ్యక్షుడు కృష్ణంరాజు, పాప్పనోళ్ళ యాదయ్యా,బోయ రవి,బోయ తిరుపతయ్య,కుర్వ రాజు,కూర్వ అనిల్,బోయ వెంకటస్వామి, కుమారి నరేష్,%జ%శేఖర్,%తీజ% శేఖర్,ఎర్ర అంజన్న,కుర్వ ఎల్లయ్య,మదుమ వీరయ్య,కావాలి శశి, తిమన్నా,పరమటి మహేష్, బోయ కురుమూర్తి,కేపిఆర్ యూత్ అధ్యక్షుడు రాజు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లు రవి విజయం సాధించిన సందర్భంగా ఇవే మా ఆర్థిక శుభాకాంక్షలు

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఎం సి నందు, మాల శ్రీనివాసులు



**గద్వాల మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి విజయం సాధించడానికి అహర్నిశలు కృషిచేసిన గద్వాల జిల్లా జడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య కి నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ మల్లురవి 94.361 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. గతంలో రెండు సార్లు ఎంపీ గా గెలిచిన అనుభవం ఉందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఓటర్లు కులమతాలకు అతీ తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ.మైనార్టీ ప్రజలు అందరూ ఒక్కటై మల్లు రవి ని పార్లమెంట్ మెంబర్ గా ఓటేసి గెలిపించి న ప్రతి ఓటరుకు హృదయా పూర్వ కంగా కృతలు తెపు తున్నాము అలాగే మల్లు రవి నాగర్ కర్నూల్ పార్ల మెంట్ మెంబరగా విజయం సాధించిన సందర్భంగా ఇవే మా ఆర్థిక శుభాకాంక్షలు.

## రాఘువాపూర్ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### - ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు
### - పూజల్లో పాల్గొన్న అభిమన్యు రెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో మంగళవారం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో బీఆర్ఎస్ జడ్చర్ల నియోజకవర్గ యువ నాయకులు చించోడు అభిమన్యు రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంతకుముందు గ్రామ ముఖ్య కూడలిలోని బొడ్రాయికి, పోతురాజుకు ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాల్లో చించోడు అభిమన్యు రెడ్డితో పాటు గ్రామ ప్రజలు భక్తులు, పలు పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సునామీ సృష్టించిన టిడిపి

### - టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుధాకర్ నాయుడు



**చిన్నంబావి మేజర్ న్యూస్:** ఏపీలో టీడీపీ కూటమి ప్రభంజనం సృష్టించింది. ఫలితాల్లో సునామీ సృష్టించిన తెలుగుదేశం పార్టీ ఊహించన్ని స్థానాల్లో ఆధిక్యాన్ని ప్రదర్శిచిందని సర్వే సంస్థల అంచనాలను తలకిందులు చేస్తూ నెంబర్ గేమ్‌లో పరుగులు పెడుతూ అత్యధిక సీట్లతో విజయభేరీ మోగించారని ఆ పార్టీ నాయకుడు సుధాకర్ నాయుడు అన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు , నారా లోకేష్,జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ ముందుకు వెళుతుందని ఈ సందర్బంగా అయిన అన్నారు.

## మల్లురవి భారీ మెజారిటీతో గెలుపు పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో వైయస్సార్ సర్కిల్లో నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి విజయం సాధించడంతో ధరూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రంలోని వైయస్సార్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలో మండల పార్టీ నాయకులు రాజారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, దేవన్న, ఉపసర్పంచ్ సవరన్న ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాలసంచా కాల్చి సంబరాలు చేస్తున్నారు.. జై రేవంత్ రెడ్డి జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిరెడ్డి, షాకీర్, వెంకటేష్, చాకలి మల్లి, బోయమల్లి, బడుగు నరసన్న, నాగన్న, ఉచ్చ బుడ్డి సాయన్న, బీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## మల్లు రవి విజయాన్ని ఘనంగా జరుపుకున్న కార్యకర్తలు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లురవి విజయాన్ని ఎంతో ఘనంగా బాణాసంచాలతో కాంగ్రెస్ కార్యకర్తలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు కొండయ్య గారి వెంకటస్వామి మాట్లాడుతూ మల్లురవి విజయం మర్చిపోలేనిదని ఆయన అన్నారు. గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు ఎంతో సంబరంగా విజయోత్సవాలలో పాల్గొన్నారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం యూత్ అధ్యక్షుడు చిన్న గౌడ్, శంకర్ నాయుడు, శ్రీను గౌడ్, కృష్ణయ్య, కుమ్మరి దశరథ, ఎరుకలి నరసింహా, రాముడు ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ నేతల సంబరాలు



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** నాగర్‌కర్నూల్ పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి గెలుపొందడంపై మండలంలోని బెక్కెం గ్రామంలో ఆ పార్టీ కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. చిన్నంబావి మండలంలో మొత్తం 24910 ఓట్లు కాగా అందులో పోల్ అయిన ఓట్లు 17122 కాంగ్రెస్ పార్టీ మల్లు రవికి ఓట్లు 8992 బిఆర్ఎస్ పార్టీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు 3952 బిజేపీ అభ్యర్థి పోతుగంటి భారత్ కు 3501 వచ్చాయి. బెక్కెం గ్రామ కాంగ్రెస్ నాయకులు మందడి కృష్ణ ఆధ్వర్యంలో బాణా సంచా పేల్చి స్వీట్లు తినిపించుకుంటు గెలుపు ఆనందాన్ని పంచుకున్నారు. ఏ కార్యక్రమంలో బాలకిష్టయ్య, కాంతయ్య, గోవిందు, మధు, శేఖర్, గోపాల్ , నారాయణ,రబ్బా, తదితరులు పాల్గొన్నారు.

## డీకే అరుణ గెలుపుతో బీజేపీ శ్రేణుల్లో నూతనోత్సాహం



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మహబూబ్నగర్ ఎంపీగా గెలుపొందిన డీకే అరుణమ్మ గెలుపుతో మండల బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు మండల కేంద్రము లోని అంబేద్కర్ చౌరస్తాలో టపాసులు కాల్చి స్వీట్స్ తినిపించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ న్యాయం గెలిచింది అని అరుణమ్మకు ఓటేసి గెలుపించిన ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు అధిష్టానం అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదయ్య యాదవ్ మధుసూదన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి కోట్ల రాజు భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్లు రవి గెలుపుతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు



**లింగాల, మేజర్‌న్యూస్:** లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో నాగర్ కర్నూల్ నియోజకవర్గం హస్తగతం చేసుకుంటు డాక్టర్ మల్లు రవి విజయకేతనం ఎగురవేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం సాయంత్రం విజయోత్సవ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన డాక్టర్ మల్లు రవి సమీప ప్రత్యర్థి బిజెపికి చెందిన పోతుగంటి భరత్ ప్రసాద్ పై సుమారు 94 వేల మెజార్టీతో విజయం సాధించడంతో లింగాల, కోమటికుంట, ధారారం, మగ్దుంపూర్,సూరాపూర్ తదితర గ్రామాలలో కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా కాల్చుతూ విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలను పంచుతూ, కేకులు కట్ చేసి పంపిణీ చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గౌడ్, తిరుపతయ్య, శ్రీశైలం, రాములు నాయక్, వెంకటయ్య గౌడ్ ,ముగులాల్ నాయక్ ,లోకం గౌడ్, ఈశ్వర్ మధు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## జూపల్లిలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**చారకొండ, మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి బారీ మెజార్టీతో గెలుపొందడంతో మండలంలోని జూపల్లిలో సోమవారం కాంగ్రెస్ నాయకులు బాణా సంచా పేల్చి సంబరాలు జరుపుకొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. మల్లు రవిని బారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలెమియ, బాల్ రాజు. బాలస్వామి, రాములు యాదవ్, బిక్కన్, కమాలోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో టిడిపి కూటమి ఘన విజయం పై చారకొండలో టిడిపి శ్రేణులు సంబరాలు

**చారకొండ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి భారీ విజయం సాధించడంతో మంగళవారం మండల కేంద్రంలో టీడీపీ మండల అధ్యక్షుడు సందూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, అభిమానులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు సందూరి శ్రీనివాసులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం టీడీపీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. వైసీపీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నిన టీడీపీకే ప్రజలు పట్టం కట్టారని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# అయ్యో రావుల..!

- 15 రోజుల తొందరపాటుతో ప్రశ్నార్థకంగా రాజకీయ భవిష్యత్
- ఇటు తెలంగాణ ... అటు ఆంధ్రాలో రాజకీయ అవకాశాలను కోల్పోయిన రావుల
- టీడీపీలో ఉంటే రాజ్యసభ దక్కే అవకాశం ?
- బీఆర్ఎస్‌లో చేరికతో టీడీపీతో అనుబంధాన్ని కోల్పోయిన రావుల
- తెలంగాణలో చంద్రబాబుకు నమ్మిన బంటుగా పేరు
- చంద్రబాబు జైలులో ఉండగానే రావుల పార్టీ మారడంపై అప్పట్లో పెద్ద ఎత్తున విమర్శలు
- అయోమయంలో రావుల అభిమానులు..?
- నాగర్ కర్నూల్‌లో బీఆర్ఎస్ ఓటమి పాలు కావడంతో రావుల రాజకీయ భవితవ్యం






**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో సర్పంచ్ స్థాయి మొదలుకొని ఉమ్మడి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా మాజీ రాజ్య సభ సభ్యునిగా, వనపర్తి ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్‌గా పార్టీ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యునిగా వివిధ హోదాలలో పని చేసిన వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. ముందు నుయ్యి... వెనుక గొయ్యి అన్న చందంగా మారిందనే చర్చ వినిపిస్తుంది. తెలంగాణలో గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ని వదిలి బీఆర్ఎస్‌లో రావుల చంద్రశేఖర్ రెడ్డి చేరికతో టీడీపీతో అనుబంధం పూర్తిగా తెగిపోయింది. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ పార్టీ చాలా స్పీడ్‌గా కనుమరుగై పోతుండడం నాయకులు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్ట, తెలంగాణ లో రోజు రోజుకు దిగజారిపోతుంది. దాదాపు 30 ఏళ్ల రాజకీయ జీవితంలో పదేళ్ల పాటు తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ టీడీపీనే అంటిపెట్టుకుని ఉన్నా రావుల.. తెలంగాణలో ఎన్నికలు 15 రోజులు ఉండగానే బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణలో చంద్రబాబుతో నమ్మిన బంటుగా ముఖ్య ప్రధాన అనుచరుడిగా రావులకు పేరుంది. చంద్రబాబు నాయుడు జగన్ పెట్టిన అక్రమ కేసుల్లో జైలులో ఉండగానే రావుల తెలంగాణలో పార్టీ మారి బీఆర్ఎస్‌లో చేరడంపై అప్పట్లో పెద్ద ఎత్తున ఆయనపై విమర్శలు ఎదురయ్యాయి. చంద్రబాబు ఆపదలో ఉండగానే తల్లిలాంటి పార్టీని వదిలి వెళ్లాడనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపించాయి. ఇదిలా ఉంటే మంగళవారం వెలువడిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో టీడీపీ కూటమి భారీ విజయం సాధించడంతో అటు తెలంగాణలో ఇటు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న తెలుగు దేశం కార్యకర్తలు సంబరాలలో మునిగిపోయారు. ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ అధికారంలోకి వస్తే ఏపీ కోటాలో రావుల చంద్రశేఖర్ రెడ్డికి రాజ్య సభ సభ్యునిగా టీటీడీ లో కీలకపదవి లేదంటే తెలుగుదేశం పార్టీలో జాతీయ హోదాలో మంచి పదవి వరిస్తుందని ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెద్ద ఎత్తున అప్పట్లో ప్రచారం జరిగింది. కానీ రావుల చంద్రశేఖర్ రెడ్డి టీడీపీ ని వీడి బీఆర్ఎస్‌లో చేరడంతో ప్రస్తుతం ఆ అవకాశాన్ని కూడా కోల్పోవడం రావుల చంద్రశేఖర్ రెడ్డి తో పాటు ఆయన పార్టీ మారడంతో ఇష్టం లేకపోయిన బీఆర్ఎస్‌లో ఆయనతో పాటు చేరిన కార్యకర్తలను రావుల నిర్ణయం తీవ్ర మనోవేదనకు గురి చేస్తుంది. రావుల చేతులారా తన రాజకీయ భవిష్యత్తును పాడు చేసుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకవేళ బీఆర్ఎస్‌లో చేరే ఆలోచన ఉంటే గత పది సంవత్సరాల క్రితమే ఆ పార్టీలో చేరి ఉంటే అటు రావులకు .. ఇటు కార్యకర్తలకు ఎంతో కొంత మేలు జరిగేదని కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రావుల నిర్ణయం వల్ల కార్యకర్తలు తీవ్రంగా నష్టపోయామని మనో వేదనలో ఉన్నారు.

## మల్లు రవిఎంపీగా గెలిచినందుకు అమ్రాబాద్‌లో సంబరాలు



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** అమ్రాబాద్ మండలము కేంద్రంలోని నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ మల్లురవి సార్ 94 వేల మెజార్టీతో విజయం సాధించిందిన సందర్భంగా అమ్రాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో గెలుపు సంబరాలు చేసుకొని బాణాసంచా తో స్వీట్లు తో పంచుకున్నారు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కిసాన్ సెల్ అధ్యక్షులు బాల్ లింగం గౌడు నరహరి తిరుమలయ్య నాయక్ సర్దార్ ఎండియపూర్ నోముల సురేష్ గౌడ్ అక్రమ్ ఎండి అబు ఇమ్మడి వెంకటేష్ ఎంపీటీసీ రామాంజనే నిరంజన్ మంగలి నారాయణ టౌన్ అధ్యక్షుడు నిరంజన్ బరపట్టి చంటి గోలి మల్లేష్ ఎండి ఆరిఫ్ పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ గెలుపు సందర్భంగా రాజాపూర్‌లో అభిమానుల సంబరాలు

**రాజాపూర్, మేజర్ న్యూస్ :** పిఠాపురం ఎమ్మెల్యే గా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గెలిచిన సందర్భంగా రాజాపూర్ మండల కేంద్రంలో పవన్ కళ్యాణ్ అభిమానులు, యువకులు కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జనసేన పార్టీ నుంచి బరిలో ఉన్న 21 మంది అభ్యర్థులకు గాను 21 గెలవడంతో వారు సంబరాలు జరుపుకున్నట్లు తెలిపారు. సంబరాలు జరుపుకున్న వారిలో మున్నూరు కాపు రాజు, %ణ% రాజు, హనుమ గళ్ళ రవి, లింగం, శ్రీశైలం, సాయి, మధు, బబ్లు, కృష్ణ, మహేష్, నవీన్, బన్నీ, సోను తదితరులు పాల్గొన్నారు.



# ఒక్క సీటు రాని వ్యక్తి ప్రధాని అవుతాడట

- బీఆర్ఎస్ సార్‌కు కర్రు కాల్చి వాత పెట్టిన తెలంగాణ ప్రజలు
- ఇక భవిష్యత్తులో బీఆర్ఎస్ కంటికి కనిపించకుండా పోతుంది
- దేశ్ కి నేత..... సోనియమ్మ కాళ్లు మొక్కినప్పుడు ఏమైంది మీ ఆత్మ గౌరవం
- వనపర్తి బీఆర్ఎస్ నాయకుడు తల ఎక్కడ పెట్టుకుంటాడు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ దే నైతిక విజయం
- ఇంటి దొంగలు ... బీఆర్ఎస్ బయటి దొంగల భరతం పడతాం..
- వనపర్తి ఎమ్మెల్యే పదవి ఎవడబ్బ సొత్తు ... మీకేమైనా రాసిచ్చారా..
- గత అసెంబ్లీ ఎన్నికల్లో 86వేలు వస్తే... ఈ ఎన్నికల్లో 43వేల ఓట్లకే పరిమితమైన బీఆర్ఎస్
- అక్షింతల పార్టీ మాయమాటలకు తెలంగాణ, కర్ణాటక ప్రజలు మోసపోయారు
- రాహుల్ గాంధీ పాదయాత్రతో ఇంటి కూటమికి 233 ఎంపీ సీట్లు వచ్చాయి
- స్థానిక ఎన్నికల్లో బీజేపీ , బీఆర్ఎస్ లు కనుమరుగై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలుస్తారు
- వనపర్తి విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** సారు కారు పదహారు... దేశ్ కి నేత తానే ప్రధాని అంటూ తెలంగాణ ను నట్టేట ముంచిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టి ఒక్క ఎంపీ కూడా సీటు దక్కకుండా తీర్పు ఇచ్చారని, అలాంటి వ్యక్తి ప్రధాని అవుతానని బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా దేశం మొత్తం పర్యటించడం సిగ్గు చేటని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం వెలువడిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో నాగర్ కర్నూల్ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేస్తు సాయంత్రం రాజీవ్ చౌక్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులతో కలిసి విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తులో కంటికి కనిపించకుండా పోతుందని ఆయన అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నిరంజన్‌రెడ్డికి 86వేల ఓట్లు వస్తే, పార్లమెంట్ ఎన్నికల్లో ఆ బలం సగానికి పడిపోయి 43వేలకే బీఆర్ఎస్ పార్టీ బలం పడిపోయిందని వనపర్తి బీఆర్ఎస్ నేత మీ తల ఎక్కడ పెట్టుకుంటారో చెప్పాలని ఆయన ఎద్దేవా చేశారు. కర్రు కాల్చి వాత పెడితే కారు తుక్కు తుక్కై స్క్రాప్ కు కూడా పనికి రాకుండా పోయిందన్నారు. గత రెండు రోజుల క్రితం వెలువడిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ దే నైతిక విజయం అని, 1200 ఓట్లు బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు ఉంటే అందులో 684 ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సాధించి నైతిక విజయాన్ని సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంటి దొంగల పని పట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నామని, ఎంపీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవికి మెజార్టీ వస్తే మేఘారెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, ప్రభుత్వంలో మంచి పేరు వస్తుందన్న కుట్రతో కొంతమంది ఇంటి దొంగలు, బీఆర్ఎస్‌లో బయటి దొంగలు కలిసి పెద్ద ఎత్తున కుట్రలు పన్నినప్పటికీ వనపర్తి నియోజకవర్గంలో 5వేల ఓట్ల మెజార్టీని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవికి ఇచ్చామని ఆయన గుర్తు చేశారు. దేశ్ కి నేత అని చెప్పుకుంటున్న కేసీఆర్ మీ కుటుంబంతో కలిసి ఢిల్లీలో తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ ఇంటికి వెళ్లి కాళ్లు పట్టుకున్నప్పుడు అసెంబ్లీలో సోనియా గాంధీ కృషి వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని ప్రసంగించినప్పుడు మీ ఆత్మ గౌరవం ఎక్కడికెళ్లిందని వందల మంది విద్యార్థులు, యువత ఆత్మ బలిదానాలు చూసిన సోనియా గాంధీ తెలంగాణ ఆకాంక్షను గుర్తించి రాష్ట్రాన్ని ఇస్తే రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు సోనియా గాంధీని ఆహ్వానిస్తే బ్రిటన్ రాణితో సోనియమ్మను పోల్చుతావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వనపర్తి ఎమ్మెల్యే పదవి ఎవడబ్బ సొత్తు అని ఎన్నికల కురుక్షేత్రంలో పోటీ చేసి వనపర్తి ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా తాను ఎన్నికైతే నాపై విష ప్రచారం చేస్తారా అంటూ ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. అక్షింతల పార్టీ కులం పేరు, మతం పేరుతో ఓటర్లను పార్లమెంట్ ఎన్నికల్లో మభ్యపెట్టిందని, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రజలు అక్షింతల పార్టీ మాయమాటలకు మోసపోయారని ఆయన అన్నారు. తెలంగాణలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు ఏమాత్రం ఓట్లు పడవని, కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు పదవులు వస్తాయని ఆయన గుర్తు చేశారు. రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన పాదయాత్ర అద్భుతమైన ఫలితాలను ఇచ్చిందని, దేశ ప్రజలకు నమ్మకం ఏర్పడి 233 ఎంపీ స్థానాలను ఇండియా కూటమికి కట్టబెట్టారని ఆయన అన్నారు. ఈ కర్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కౌన్సిలర్ వెంకటేష్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, కాంగ్రెస్ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్ బ్రహ్మయ్య చారి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జటప్రోలు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుల సంబరాలు



**పెంట్లవెల్లి, మేజర్‌న్యూస్:** పెంట్లవెల్లి మండల కేంద్రంలోని జటప్రోలు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ మహా కూటమి అఖండ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా బాణ సంచాలు కాల్చి సంబరాలు చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు మోహన్ రెడ్డి ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, రామస్వామి, నాగేషు, మాసుం, కార్పెంటర్ నిరంజన్ ,మహేష్ వెంకటేష్ ,కురుమూర్తి తదితరులు ఉన్నారు.

## డీకే అరుణను గెలిపించిన జిల్లా ప్రజలకు ధన్యవాదాలు

### -సత్య యాదవ్, బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పాలమూరు పార్లమెంట్ అభ్యర్థిగా డీకే అరుణ ను గెలుపుకై సహకరించిన జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు, జిల్లా ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేసిన బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సత్య యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ 20 ఏళ్ల తర్వాత పాలమూరు గడ్డపై మళ్లీ బిజెపి కాషాయం జెండా ఎగరవేసిందంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ గెలుపు ఇక ముందు తెలంగాణలో బిజెపి పార్టీ బలపడుతుంది అనడానికి సాంకేతం అంటూ, పాలమూరు నారాయణపేట జిల్లాలు అభివృద్ధి కై ప్రజలు ఎన్నుకున్న విజయమని ఈ విజయం అరుణమ్మకి మరింత బాధ్యత పెంచిందని అన్నారు.

## పాలమూరులో కమలం వికసించింది : మండల బిజెపి అధ్యక్షుడు శ్రీనివాసులు





**కృష్ణ మేజర్ న్యూస్ :** దేశ వ్యాప్తంగా జరిగిన లోక్ సభ ఎన్నికల్లో భాగంగా రాష్ట్రంలోని పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి భారతీయ జనతా పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి డికే అరుణ అత్యధిక మెజారిటీతో గెలుపొంది పాలమూరు లో కమలం వికసించడం పట్ల మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప,సినియార్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఉమ్మడి జిల్లా కేంద్రంలో జరిగిన కౌంటింగ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి పై డికే అరుణమ్మ 4 వేల పైచిలుకు ఓట్లతో అత్యధిక మెజారిటీతో గెలుపొందడంతో మండలంలో నాయకులు బాణాసంచా కాల్చి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరుణమ్మ గెలుపు పాలమూరు అభివృద్ధికి పెద్దపీట అన్నారు. అరుణమ్మ గెలుపు కు కృషి చేసి ప్రతి ఒక్కరు, అభిమానులు, పార్టీ శ్రేణులు,నాయకులు ,కార్యకర్తలకు మరియు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## గద్వాలలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లా జడ్పీ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల్ నియోజకవర్గ ఇన్చార్జి సరిత తిరుపతయ్య పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ పార్లమెంటు అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికలలో మల్లు రవి ఘన విజయం సాధించిన సందర్భంగా జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య క్యాంప్ కార్యాలయం వద్ద విజయకేతన సంబరాలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జరుపు కోవడం జరిగింది. అనంతరం ప్రధాన కూడలిలో బాణా సంచా కాల్చి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# తెలంగాణ స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు జన్మదిన వేడుకలు



విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేస్తున్న నాయకులు

మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (జూన్ 04)ః తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు మండలకాంగ్రెస్ నాయకులతో కలిసినిర్వహించామని జిల్లా సీనియర్ నాయకులు వేమారెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని హెల్త్ ఆల్ సొసైటీ అనాథ విద్యార్థుల స్కూల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమారెడ్డి మాట్లాడుతూ... కేక్ కట్ చేసి మిఠాయిలు ఒకరినొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం విద్యార్థులకు దుప్పట్లు నోట్ బుక్స్ పెన్సిల్ పెన్నులు పండ్లు పంపిణీ చేశారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం ప్రజాసేవ కోసం కృషి చేస్తున్న పెన్నిధి అన్నారు. నిరంతరం ప్రజల కోసం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల మన్ననాలు పొందుతున్న మంచి మనసున్న నాయకుడని కొనియాడారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఉన్నత పదవులు చేపట్టాలని వారు కోరారు. వికారాబాద్ ప్రాంత అభివృద్ధి గడ్డం ప్రసాద్ కుమార్ తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమం లో మండలకాంగ్రెస్ నాయకులు మల్లేశం యాదవ్, రామకృష్ణారెడ్డి, భోగ్దాద్ పటేల్, మాజీ సర్పంచ్ కొనింటి సురేష్, రాజు, నరసింహులు, బాబు, రవి, అశోక్, నర్సింహారెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి డీకే.అరుణ గెలుపు పట్ల సంబరాలు



అంబేడ్కర్ చౌరస్తాలో సంబరాలు జరుపుకుంటున్న బీజేపీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 4): మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే. అరుణ గెలుపు పట్ల బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. మంగళవారం కొడంగల్ అంబేడ్కర్ చౌరస్తాలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పూనంచంద్‌లాహోటీ, పార్టీ కొడంగల్ పట్టణ అధ్యక్షుడు జీ.సర్వేశ్వర్, మండల అధ్యక్షుడు బందెప్ప, సీనియర్ నాయకులు బస్వరాజ్, లక్ష్మయ్యగౌడ్ తదితరులు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం తాగి బైకులు నడిపించినందున ఎనిమిది మందిపై కేసులు నమోదు

### టౌన్ సిఐ సంతోష్ కుమార్ వెల్లడి



డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డ వ్యక్తులు

తాండూరు మేజర్ న్యూస్ (జూన్ 04)ః తాండూరు పట్టణంలో వాహనాలను తనిఖీలు చేస్తుండగా,వ ఐద్యం తాగి డ్రైవింగ్ చేస్తున్న ఎనిమిది మందిని గుర్తించి పట్టుకున్నట్లు తాండూరు టౌన్ సిఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు. వీరిని మంగళవారం నాడు తాండూరు సెకండ్ క్లాస్ మేజిస్టేట్ నామాల అశోక్ ముందు హాజరుపరచగా వినూత్న రీతిలో శిక్షలు అమలు చేయాలని తీర్పుని చ్చారు. ఒక్కొక్కరికి రెండు వందల రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ ఐదు వందల రూపాయలు ఖర్చు చేసి పేద ప్రజలకు పండ్లు పంపిణీ చేయాలని ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు. దింతో అరెస్ట్ ఐన ఎనిమిది మంది ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అరెస్ట్ ఐన వారిలో మొయిజ్, అఖిల్, సమీర్, జాయిద్, శ్రీకాంత్,నరేష్, ఫెరోజ్‌ఖాన్, ముస్తాన్‌లు ఉన్నారు.

## బీజేపీ పార్టీ అభ్యర్థి కొండా గెలుపుతో తాండూరులో సంబరాలు చేసుకున్న నేతలు

### బీజేపీ నేత రమేష్ ఆధ్వర్యంలో సంబరాలు

తాండూరు మేజర్ న్యూస్ (జూన్ 04)ః చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీజేపీ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపొందడంతో మంగళవారం నాడు సాయంత్రం తాండూరు పట్టణంలో బీజేపీ నేతలు సంబరాలు చేసుకున్నారు. బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడైన తాండూరుకు చెందిన ఉప్పరి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సంబరాలను హోరెతించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ పట్ల ప్రజల్లో ఎంతో ఆదరణ ఉన్నదని ఆయన అన్నారు. ఎంతో మంచి వ్యక్తి ఐన కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ప్రజలు గెలిపించారని రమేష్ కుమార్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్ర,కుతంత్రాలు పన్నినా ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో కూడా బీజేపీ పార్టీ గాలి బాగా వీచిందని ఆయన అన్నారు. మునుముందు అన్ని రంగాలలో చేవెళ్ల నియోజకవర్గం ప్రాంతం అభివృద్ధి చెందనున్నట్లు రమేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ సంబరాల్లో పలువురు బీజేపీ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## తూనీకాకు బోనాస్ డబ్బులపై విచారణ చేపట్టిన విజిలెన్స్ డీఎఫ్ఓ రాజశేఖర్



రైతులను అడిగి తెలుసుకుంటున్న విజిలెన్స్ అధికారి.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 04)ఃకుల్కచర్ల మండలం పరిధిలోని పుట్టపహాడ్ గ్రామంలో 2017 సంవత్సరానికి సంబంధించి తూనీకాకు బోనస్ డబ్బులపై విజిలెన్స్ డీఎఫ్ఓ రాజశేఖర్ విచారణ చేపట్టారు. తూనికాకు వెళ్లే కూలీలకు అందరికీ బోనస్ డబ్బులు పడ్డాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కూలీలు మాట్లాడుతూ.. గత రెండు నెలల కింద మా ఖాతాలో డబ్బులు జమ కావడం జరిగిందని చెప్పారు. మా దగ్గర నుంచి ఎవరు డబ్బులు అడగలేదు మా ఖాతాలో జమ అయిన డబ్బులు ఎవరికి ఇవ్వబోమని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారి అబ్దుల్ హై, తూనీకాకు కూలీలు, పాల్గొన్నారు.

## జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు



కేక్ కట్ చేసిన సంబురాలు చేసుకుంటున్న నాయకులు

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జూన్ 04)ః బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం ప్రజల క్షేమం కోసం కృషి చేస్తున్న పేదల పెన్నిధి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు జన హృదయ నేతకు జన్మదిన వేడుకలునిర్వహించినట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు నరత్తం రెడ్డి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రసాద్ కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఒకరినప్పుడు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుల విట్టల్ మహేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, సుభాష్ గౌడ్, సురేందర్, గిరి సింగ్, మానేయ యాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుపై సంబరాలు



సంబురాలు చేసుకుంటున్న బీజేపి నాయకులు

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జూన్ 04)ః పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి విజయాన్ని బీజేపీ మండల అధ్యక్షులు ఎల్.లక్ష్మరెడ్డి ఆధ్వర్యంలో మోమిన్ పేట్ మండల కేంద్రంలో బీజేపీ మండల కమిటీ తరుపున సంబరాలు చేసి మిఠాయిలు పంచుకొని టపాకాయలు కాల్చి శుభాకాంక్షలు తెలుపుకునానరు. ఈ కార్యక్రమంలో మండల్ బిజెపి నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుతో బీజేపీ కార్యకర్తల సంబురాలు



సంబురాల్లో బీజేపి నాయకులు

దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 04)ః చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఘన విజయం సాదిచడంతో దోమ మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ యువకులు పార్టీ కార్యకర్తలు టపాకాయలు కలుస్తూ సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేష్,చిన్న బాబు, హరీష్ గుప్త ,శ్రీనివాస్, గణేష్, నందిశ్వర్,బందెయ్య, శ్రీశైలం, సుకెందర్, శేషాద్రి పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

- విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసిన
- జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి హనుమంత రావు



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 04)ః వికారాబాద్ జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి హనుమంతరావు ఆదేశాల మేరకు గత 20 రోజులుగా స్థానిక బ్లాక్ గ్రౌండ్ లో వేసవి సెలవుల్లో విద్యార్థులకు ఫుట్బాల్ ఆటలో శిక్షణ ఇచ్చిన కోచ్ లక్ష్మణ్. ఆటలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈరోజు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారిచే ప్రశంసా పత్రాలు అందజేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులు మొబైల్ ఫోన్లకు ఎక్కువ ఆకర్షితులై సమయం మొత్తం మొబైల్ ఫోన్ లోనే గడుపుతున్నారని, ఆ సమస్య నుంచి బయట పడాలంటే విద్యార్థులకు చదువుతో పాటు ఆటల్లో రాణించాలని తల్లిదండ్రులు ప్రోత్సహించాలని జిల్లా వ్యాప్తంగా తెలంగాణ క్రీడల శాఖ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని వీటి ద్వారా ఎంతోమంది విద్యార్థులు ఆటల్లో శిక్షణ తీసుకున్నారని అన్నారు, ఆటల్లో రాణించడం వల్ల దేహదారుఢ్యం ,ఓబీబజిజుతిజూ పెంచుకునేందుకు వీలుంటుందని, విద్యార్థులు నిత్యం ఇలా ఆటపాటలతో గడపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ లక్ష్మణ్, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో బీజేపి నాయకుల సంబురాలు



సంబురాలు చేసుకుంటున్న బీజేపి నాయకులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 04)ః
చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీజేపీ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొంద డంతో మంగళవారం నాడు సాయంత్రం వికారాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి ఆద్వర్యంలో బీజేపీ నేతలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీజేపీ పార్టీ పట్ల ప్రజల్లో ఎంతో ఆదరణ ఉన్నదని ఆయన అన్నారు. ఎంతో మంచి వ్యక్తి ఐన కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ప్రజలు గెలిపించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్ర, కుతంత్రాలు పన్నినా ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో కూడా బీజేపీ పార్టీ గాలి బాగా వీచిందని ఆయన అన్నారు. మునుముందు అన్ని రంగాలలో చేవెళ్ల నియోజకవర్గం ప్రాంతం అభివృద్ధి చెందనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు వడ్ల నందు, శివరాజ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు మాదవ రెడ్డి

# గ్రామాలలో ముమ్మరంగా బిజెపి కార్యకర్తల సంబరాలు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని బస్వాయిపల్లి .గద్దె గూడెం గోపనపల్లి. డోకూర్. ఇలా తదితర గ్రామాలలో మంగళవారం నాడు పార్లమెంటు ఎన్నికల్లో. సందర్భంగా బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ విజయోత్సవం సందర్భంగా. గ్రామాలలోని బిజెపి కార్యకర్తలు డప్పు మేళాలతో టపాకాయలు పేలుస్తూ గ్రామాలలోని సంబరాలు జరుపుకున్నారు దానిలో భాగంగానే బసాయిపల్లి గ్రామంలో డప్పు మేళాలతో యువకులు చిందులేస్తూ ఘనంగా విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. బిజెపి గ్రామ కార్యకర్తలు రాజు. వెంకటస్వామి. రవి. పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నాయకుల సంబరాలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లోతెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణంలో తెలుగుదేశం పార్టీ కన్వీనర్ అడ్వకేట్ యాది లాల్ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ చౌరస్తాలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బానసంచ కాల్చారు, ఈ కార్యక్రమంలో తిమ్మయ్య, వజ్రాలింగం, కే, ఆనందు, కే, కృష్ణ గౌడ్, టి, బాలయ్య గౌడ్, సతీష్, ఎండి కాజా, ఉన్నారు.

## మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో ప్లాస్టిక్ నిషేధం

### - కార్యనిర్వాహణాధికారి మధన్ ఈశ్వర్ రెడ్డి

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో ప్లాస్టిక్ నిషేధం విధించడం జరుగుతుంది అని ఈ నిర్ణయం జిల్లా కలెక్టర్ మరియు ఎండోమెంట్ కమీషనర్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు అని ఆలయ కార్యనిర్వహణాధికారి మధన్ ఈశ్వర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నిర్ణయానికి భక్తులు ఆలయ ప్రాంగణంలో ఉండే వ్యాపారస్తులు పాటించాలి అని సూచించారు. నిబందనలు పాటించని వారికి పై అధికారుల సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# విద్యావైద్య రంగానికి ప్రాధాన్యత

## - మోడీ హయాంలోనే పాలమూరు అభివృద్ధి - మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ




**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** వెనుకబడిన ప్రాంతం అయిన మహబూబ్‌నగర్ జిల్లాకు కేంద్రం తరపున రావల్సిన నిధులను తీసుకొచ్చే బాధ్యత తనపై ఉందని విద్యా, వైద్య రంగానికి ప్రధాన్యత కల్పిస్తామని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడ్డాయి. ఎంపిగా గెలుపొందిన డికె అరుణ మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడం మహబూబ్‌నగర్ నుండి తాను గెలుపొందడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్నిసార్లు జిల్లాలో పర్యటించిన ఈ జిల్లా ప్రజలు పట్టించికోలేదు అన్నారు. మోదీ హయాంలోనే పాలమూరు అభివృద్ధి జరుగుతుందని ప్రజలు విశ్వాసం పెట్టినందువలనే అందరి ఆశీర్వాదంతో తాను ఎంపిగా గెలిచాను అన్నారు. తన గెలుపునకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో తనను ఓడించేందుకు కాంగ్రెస్ నాయకులు ఎన్నో కుట్రలు పన్నారు అన్నారు. ఇక్కడ కాంగ్రెస్ ఓటిపోతే సిఎం పదవి పోతుందని రేవంత్‌రెడ్డి స్వయంగా చెప్పడం రెడ్లను విడదీసి ఎన్నికల్లో లబ్దిపొందేందుకు చూడడం శోచనీయం అన్నారు. విద్యావైద్య రంగంతోపాటు రైల్వే ప్రాజెక్టులు, రోడ్లు, తాగునీటి సౌకర్యం తదితర అభివృద్ధి కార్యక్రమాల పనులను పెద్ద ఎత్తున కేంద్రం నిధులు తీసుకవస్తాను అని అన్నారు. అనంతరం కౌంటింగ్ జరిగిన ప్రాంతం నుండి బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. డికె అరుణకు శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# బీఆర్ఎస్‌ను వంద అడుగుల లోతున పాతిపెట్టాం

## - మల్లు రవి గెలుపుకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు

## - వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** గతఏడాది డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో, ఏప్రిల్‌లో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని వంద అడుగుల లోతున పాతిపెట్టామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి నాగర్‌కర్నూల్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేసి నాగర్ కర్నూల్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు ఎంపీగా గెలుపొందిన మల్లు రవి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌లతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్ షోలో ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కోసం ఎంతో మంది విద్యార్థులు, యువత ఆత్మ బలిదానాలు చేసుకోవడంతో పాటు సబ్బండ వర్గాల రాస్తారోకోలు, ధర్నాలు, సకల జనుల సమ్మెతో చలించిపోయిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ 2014లో తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే మాయమాటలతో తెలంగాణ కు తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ మిగులు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడంతో తండ్రి, కొడుకు, కూతురు, అల్లుడు వంతుల వారీగా రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి భారీ మెజార్టీకి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరికీ ఆయన పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

# వినియోగదారుల హక్కుల సంస్థ జిల్లా అధ్యక్షుడిగా గంధం ప్రశాంత్ ఎన్నిక




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వినియోగదారుల హక్కుల సంస్థ నూతనంగా వనపర్తి జిల్లా అధ్యక్షుడుగా గంధం ప్రశాంత్‌ను కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు హరిబాబు చేతుల మీదుగా గంధం ప్రశాంత్ వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా , ఇతరులు జిల్లా కార్యవర్గ కమిటీ సభ్యులుగా నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రశాంత్ మాట్లాడుతూ... ప్రతి జిల్లాలో ప్రతి వినియోగదారుడు తనకున్న హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండి మార్కెట్లో కొనుగోలు విషయంలో ఎటువంటి అవకతవకలు కనిపించినా ప్రశ్నించే విధంగా ఎదగాలని, కొనుగోలు విషయంలో జాగ్రత వహించాలనే ఆలోచనల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాలో వినియోగదారుల హక్కుల సంస్థ సభ్యులను నియమించామని ఆయన అన్నారు. వినియోగదారులు ఎక్కడైనా సరే మోసపోతే సలహాలు సూచనలకై మా సంస్థను సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు. జిల్లాలో కమిటీనీ మరింత బలోపేతం చేస్తానని అలాగే వినియోగదారుల హక్కులను కాపాడేందుకు అవగాహన కల్పించేందుకు నా వంతు కృషి చేస్తానని వినియోగదారుల హక్కుల పరిరక్షణకై రాష్ట్ర కమిటీ ఇచ్చిన సూచనలు జిల్లా వినియోగదారులకు ఎప్పటికప్పుడు చేరవేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జి శివకుమార్ , వందల రవి యాదవ్, కృష్ణ , ఉప్పర సంఘం నాయకులు రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పెదర, ఉప్పునుంతల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456